www.prajasakti.com

ప్రజాశక్తి

బుధవారం 16 ఆగస్టు 2023 5 తూర్పుగోదావరి



హయర్ పెన్షన్ సాధన కోసం ధర్నా

ప్రజాశక్తి -రాజమహేంద్రవరం రూరల్: ఇపిఎఫ్-95 హయర్ పెన్షన్ సాధన పోరాటంలో భాగంగా ఎపిఇపిఎఫ్ సెంట్రల్ కమిటీ పిలుపు మేరకు మంగళవారం కలెక్టరేట్ వద్ద పెన్షనర్లు ధర్నా నిర్వహించారు. జిల్లా సెక్రటరీ సిహెచ్. మోహన్‌రావు అధ్యక్షత ఈ కార్యక్రమం జరిగింది. జిల్లా నాయకులు సోమేశ్వరరావు పిపిఎం.వెంకటేశ్వరరావు, మంగరాజు, ఆర్‌టిసి విభాగం నుంచి కైలాసగిరి, జిపిసి నుంచి ఎస్ఎస్.మూర్తి, కెవిఎస్.రామచంద్రరావు, హార్లిక్స్ ఫ్యాక్టరీ నుంచి సిహెచ్.ప్రసాద్ హాజరై మాట్లాడారు. పెరుగుతున్న ధరలను దృష్టిలో పెట్టుకుని ఇపిఎఫ్ పెన్షనర్లందరికీ హయర్ పింఛను అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో హార్లిక్స్ ఫ్యాక్టరీ రిటైర్డ్ ఎంప్లాయిస్ అసోసియేషన్ అధ్యక్షులు ఎస్.రామకృష్ణారెడ్డి, సెక్రటరీ ఆర్.గురువులు, ట్రెజరర్ కెవి.నాగేశ్వరావు, కె.జానుబాబు పాల్గొన్నారు.

పండువగా పంద్రాగస్టు

జిల్లాలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని పండుగలా నిర్వహించారు. అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో జాతీయ పతాకాలను ఎగురవేశారు. రాజమహేంద్రవరంలో నిర్వహించిన కార్యక్రమానికి జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. ఆర్ట్స్ కళాశాలలో నిర్వహించిన కార్యక్రమాలు ఆద్యంతం ఆకట్టుకున్నాయి.

:: ప్రజాశక్తి - యంత్రాంగం ::

రాజమహేంద్రవరం: ప్రతి ఒక్కరూ దేశభక్తి చాటేలా స్వాతంత్ర్య స్ఫూర్తి పొందేలా విధుల్లో పునరంకితం కావాలని కలెక్టర్ డాక్టర్ కె.మాధవీలత పిలుపునిచ్చారు. కలెక్టరేట్ ఆవరణలో ఆమె జాతీయ జెండాను ఆవిష్కరించారు. పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. ఈ వేడుకల్లో జెసి ఎన్.తేజ్ భరత్, సహాయ కలెక్టర్ సి.యశ్వంత్‌కుమార్, డిఆర్ఒ జి.నరసింహులు,ఇతర అధికారులు పాల్గొన్నారు.

కోర్టు ఆవరణలో...

కోర్టు ఆవరణలో జాతీ పతాకాన్ని జిల్లా ప్రధాన న్యాయమూర్తి గంధం సునీత ఆవిష్కరించారు. ఆమె మాట్లాడుతూ జాతీయ నాయకుల స్ఫూర్తిని చిన్ననాటి నుంచే పిల్లలకు తెలియజేయాలన్నారు. జిల్లా న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో విద్యార్థులు నిర్వహించిన వివధ పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. పలువురు న్యాయ మూర్తులు , న్యాయ వాదులు తదితరులు పాల్గొన్నారు.

కార్పొరేషన్ కార్యాలయంలో...

రాజమహేంద్రవరం కార్పొరేషన కార్యాలయంలో నిర్వహించిన కార్యాక్రమంలో కమిషనర్ దినేష్‌కుమార్, రుడా చైర్మన్ షరిళారెడ్డి పాల్గొన్నారు. కమిషనర్ మాట్లాడుతూ నగరాభివద్ధిలోను, సంక్షేమ పథకాలు అమల్లో అధికారులు, సిబ్బంది భాగస్వాములు కావాలన్నారు. షర్మిలారెడ్డి మాట్లాడుతూ స్వాతంత్ర్యాన్ని సక్రమంగా వినియోగించు కోవాలన్నారు. ఉత్తమ పురస్కారాలు అందుకున్న సిబ్బందిని అభినందించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ పిఎం.సత్యవేణి, డిప్యూటీ కమిషనర్ జి.సాంబశివరావు, సిటీ ప్లానర్ వైబిఆర్.చంద్రబోస్, ఎస్ఇ జి.పాండు రంగారావు, మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ డాక్టర్ ఎ.వినూత్న తదితరులు పాల్గొన్నారు.

ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో...

రాజమహేంద్రవరంలోని ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో ఎడిషన్ మేనేజర్ డి.శ్రీనివాస్ అధ్వర్యంలో స్వాతంత్ర్య దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముఖ్యఅతిథులుగా సిపిఎం సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్, ఐద్వా సీనియర్ నాయకులు టి.సావిత్రి ముఖ్యఅతిథులుగా హాజరయ్యారు. సావిత్రి జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. వారు మాట్లాడుతూ త్యాగధనుల వల్ల స్వాతంత్ర్యం సిద్ధించిందన్నారు. కాని నేటికీ దేశంలో చాలా మందికి స్వాంత్ర్య ఫలాలు దక్కట్లేదన్నారు. ప్రభుత్వ రంగాన్ని కేంద్రంలో మోడీ ప్రభుత్వం నిర్వీర్యంచేస్తుందన్నారు. స్వాతంత్ర్య సమరయోధుల స్ఫూర్తితో మోడీ ప్రజా



రాజమహేంద్రవరం ప్రజాశక్తి ఎడిషన్ కార్యాలయంలో...



పోలీసుల గౌరవ వందనాన్ని స్వీకరిస్తున్న జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి చెల్లుబోయిన వేణుగోపాలకృష్ణ , కలెక్టర్ మాధవీలత

వ్యతిరేక విధానాలపై పోరాడాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజాశక్తి సిబ్బంది పాల్గొన్నారు.

ఎస్‌కెఆర్ ప్రభుత్వ మహిళా డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డాక్టర్ పి.రాఘవకుమారి స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. కళాశాల వైస్ ప్రిన్సిపల్ ఎస్ఆర్.రత్నకుమార్ ముఖ్యఅతిథిగా, విశిష్ట అతిథిగా ఎక్స్ కార్పొరేటర్ బొంత శ్రీహరి పాల్గొన్నారు. **రాజమహేంద్రవరం రూరల్** ధవళేశ్వరంలోని హార్లిక్స్ ఫ్యాక్టరీ ఇంజినీరింగ్ మేనేజర్ శ్రీధర్‌బాబు జాతీయ జెండాను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి హెచ్‌ఆర్ మేనేజర్ ఎస్.శ్రీనివాసరావు, సిఐటియు నాయకులు ఎస్ఎస్.మూర్తి మాట్లాడారు. ఈ కార్యక్రమంలో ప్రొడక్షన్ మేనేజర్ ఎంఎస్‌కె.ప్రసాద్, కెవిఎస్‌వి.రామచంద్రరావు, కె.రామకృష్ణ పాల్గొన్నారు. **పెరవలి** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి కార్చెర్ల సీతారాంప్రసాద్ జాతీయ పతకాన్ని ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ టి.రాజేశ్వరి, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ ఎం.సూర్యభగవాన్ జాతీయ పతకాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎంపిడిఒ డి.దామోదర్‌రావు, సిడిపిఒ శ్రీలక్ష్మి, ఎంపిటిసి సభ్యులు రాపాక ప్రమీలరాణి, సూపరింటెండెంట్ సింగంశెట్టి రమేష్, ఆర్ఐ పావని కోన వెంకటవేణు తదితరులు పాల్గొన్నారు. ముక్కామల ప్రాథమిక ఉన్నత పాఠశాలలో నిర్వహించిన కార్యక్రమంలో వైసిపి నాయకులు వీరమల్ల శ్రీను మాట్లాడారు. సర్పంచ్ కేతా త్రిమూర్తులు, వైస్ ఎంపిపి వేంద్ర శ్రీను, సొసైటీ అధ్యక్షులు రేలంగి ఏసు, ఎంపిటిసి సభ్యులు గండేపల్లి రామకృష్ణ, వైస్ సర్పంచ్ కాలదాసి వీరేశం పాల్గొన్నారు. **చాగల్లు** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి మట్టా వీరస్వామి, తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ సిహెచ్‌వి.రమేష్ జాతీయ పతాకాలు ఆవిష్కరించారు. **నల్లజర్లలో** భాష్యం పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో సిఐ నున్నా రాజు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. విద్యార్థుల సాంస్కృతిక ప్రదర్శనలు అలరించాయి. భాష్యం విద్యా సంస్థల జోనల్ విద్యాధికారి జిఎన్. సత్యనారాయణ, ప్రిన్సిపల్ జివై.రాజు, చాంప్స్ ఇన్‌ఛార్జి కె.శ్రీలక్ష్మి తదితరులు పాల్గొన్నారు. **గోకవరం** మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి సుంకర శ్రీవల్లి జాతీయ జెండాను ఎగురవేశారు. తహశీల్దార్ కార్యాలయం వద్ద తహశీల్దార్ డి.సుగుణ, పోలీస్‌స్టేషన్ వద్ద ఎస్ఐ శివనాగబాబు, సచివాలయాల వద్ద సర్పంచులు జెండాలు ఆవిష్కరించారు. **నిడదవోలు** మున్సిపల్ కార్యాలయంలో ఎంఎల్ఎ జి.శ్రీనివాస్‌నాయుడు, మున్సిపల్ చైర్మన్ భూపతి ఆదినారాయణ, వైస్ చైర్మన్లు యలగడ బాలరాజు, గంగుల వెంకటలక్ష్మి కౌన్సిలర్లు పాల్గొన్నారు. కాంగ్రెస్ కార్యాలయంలో ఆ పార్టీ నియోజకవర్గ ఇన్‌ఛార్జి పెద్దిరెడ్డి సుబ్బారావు ఆధ్వర్యంలో పట్టణ అధ్యక్షులు కారింకి వెంకటేశ్వర రావు అధ్యక్షతన స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. సిఐటియు ఆధ్వర్యంలో నిడదవోలు గ్యాస్ కార్మికులు స్వాతంత్ర్య దినోత్సవాన్ని నిర్వహించారు. నాయకులు జువ్వల రాంబాబు జాతీయ పతాకాన్ని ఎగురువేశారు. **కడియం** సర్ ఆర్థర్ కాటన్ నర్సరీ ఫార్మర్స్ అసోసియేషన్ కార్యాలయంలో అధ్యక్షులు మల్లు పోలరాజు, మండల పరిషత్ కార్యాలయంలో ఎంపిపి వెలుగుబంటి ప్రసాద్, కడియం మసీదులో జిల్లా నూర్ బాషా సంఘం అధ్యక్షులు షేక్ సలీం, కడియం సొసైటీలో చైర్మన్ గిరజాలబాబు, పంచాయతీల వద్ద సర్పంచులు జాతీయ పతాకాలను ఆవిష్కరించారు. ఎంపిడిఒ కె.రత్నకుమారి, వైస్ ఎంపిపి పంతం గణపతి, ఇఒపిఆర్‌డి లక్ష్మి, మండల పరిషత్ ఎఒ చంద్రరావు పాల్గొన్నారు. **ఉండ్రాజవరం** మండల పరిషత్ కార్యాలయం వద్ద ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి మొక్కలు నాటారు. మోర్త జడ్‌పిహెచ్ పాఠశాలలో పదోతరగతిలో మొదటి మూడు స్థానాల్లో నిలిచిన విద్యార్థులకు పిఎసిఎస్ త్రిసభ్య కమిటీ అధ్యక్షులు ఆలపాటి నరేంద్ర ప్రసాద్ జ్ఞాపికలు, నగదు బహుమతులు అందించారు. మండల కో ఆప్షన్ సభ్యులు షాజహాన్, పాలాటి శరత్, అధికారులు పాల్గొన్నారు. **సీతానగరం** మండలంలో అన్ని ప్రభుత్వ, ప్రయివేటు కార్యాలయాలు, విద్యాసంస్థల్లో స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలు జరిగాయి. టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొడ్డు వెంకటరమణచౌదరి కస్తూర్బా గాంధీ ఆశ్రమాన్ని సందర్శించి శుభాకాంక్షలు తెలిపారు. టిడిపి సీనియర్ నాయకులు పెందుర్తి అచ్చయ్య ఆధ్వర్యంలో జెండా ఎగురవేశారు. ఆశ్రమ ప్రతినిధి జి.సుశీల, మాజీ ఎంపిపి పెందుర్తి దేవదాసు తదితరులు పాల్గొన్నారు. **దేవరపల్లి :** ఎంఎల్ఎ క్యాంపు కార్యాలయం వద్ద ఎంఎల్ఎ తలారి వెంకట్రావు జాతీయ జెండాను ఎగురవేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, సచివాలయం ఉద్యోగులు, విద్యార్థులు పాల్గొన్నారు. **గోపాలపురం :** ఎంపిడిఒ, తహశీల్దార్ కార్యాలయాల వద్ద ఎంఎల్ఎ తలారి వెంట్రావు పతాకావిష్కరణ చేశారు. స్వాతంత్ర్య సమరయోధులను అందరూ స్ఫూర్తిగా తీసుకోవాలన్నారు. జనసేన పార్టీ ఆధ్వర్యంలో నియోజకవర్గ నాయకులు దొడ్డిగర్ల సువర్ణ రాజు జెండా ఆవిష్కరించారు. ఆసుపత్రిలో రోగులకు పండ్లు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, సొసైటీ అధ్యక్షులు కూసం రామ్మోహన్‌రెడ్డి, ప్రభుత్వ జూనియర్ కళాశాల చైర్మన్ వెలగా శ్రీరామ్మూర్తి, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, తహశీల్దార్ బి.రవీంద్రనాథ్ పాల్గొన్నారు.



సిపిఎం కార్యాలయంవద్ద మాట్లాడుతున్న జిల్లా కార్యదర్శి అరుణ్

అమర వీరుల త్యాగఫలమే స్వాతంత్ర్యం

మోడీ పాలనలో ప్రజల అభివృద్ధి క్షీణిస్తుంది

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

రాజమహేంద్రవరం : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా స్థానిక శ్యామలా సెంటర్ వద్ద సిపిఎం కార్యాలయం ఎదుట జాతీయ పతాకాన్ని ఆ పార్టీ సీనియర్ నాయకులు టిఎస్.ప్రకాష్ ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ మాట్లాడారు. లక్షలాది అమర వీరుల త్యాగల ఫలితంగానే మన దేశానికి బ్రిటిష్ సామ్రాజ్య వాదుల నుంచి స్వాతంత్ర్యం వచ్చిందన్నారు. అటువంటి త్యాగాల నుంచి వచ్చిన స్వాతంత్ర్య దేశంలో నేటికీ ఆర్థిక, సామాజిక స్వాతంత్ర్యం మెజారిటీ ప్రజలకు అందలేదన్నారు. ప్రస్తుతం కేంద్రంలో అధికారంలో ఉన్న మోడీ ప్రభుత్వం దేశ సంపదను, ప్రభుత్వరంగ సంస్థలను కొద్ది మంది కార్పొరేట్లకు కారుచౌకగా కట్టబెడుతుందని విమర్శించారు. తొమ్మిదేళ్ల మోడీ పాలనలో దేశంలో అక్షరాశ్యత, మానవ అభివృద్ధి, ఉద్యోగ కల్పన, మతపరమైన ఆంక్షలు, పౌర హక్కులు, శాంతి భద్రతలు, పత్రికా స్వేచ్ఛా, వాక్ స్వాతంత్ర్యం, మేధావి వర్గంపై దాడులు, అణచివేతలు, రాజకీయ సంస్కృతి, బహుళత్వం, పాలనలో ప్రజల భాగస్వామ్యం, అవినీతి, నేరాలు, ఎన్నికల ప్రక్రియ వంటి సూచికలు దిగజారిపోతున్నాయని తెలిపారు. ప్రజల మధ్య మతపరమైన విభజనలకు కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి ప్రభుత్వమే కారణం కావడం ప్రమాదకరమైన అంశమన్నారు. అనేక అంశాలలో ప్రజలకు వాస్తవ గణంకాలు తెలియజేయకుండా దాచిపెట్టడం, ప్రశ్నించేవారిపై దాడి చేయడం, బాధ్యతల నుంచి తొలగించడం లాంటివి చేస్తున్నారని విమర్శించారు. మన దేశం లౌకిక రాజ్యంగా ఉండాలని అప్పుడే ఆధునిక ప్రపంచంలో దేశం సముచిత స్థానం సంపాదించగలుగుతుందని, వేగంగా అభివద్ధి చెందగలుగుతుందని స్వాతంత్ర్య సమర యోధులు, అశేష ప్రజానీకం, సంస్థలు, మేధావులు, రాజకీయ పార్టీలు స్వాతంత్ర్యం వచ్చిన సందర్భంగా బలంగా కోరుకున్నారన్నారు. మనువాదం, కుల వ్యవస్థ అంతం ద్వారానే మన దేశం సర్వతోముఖాభివద్ధి జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం నగర కార్యదర్శి బి.పవన్, నాయకులు బి.రాజులోవ, ఎస్ఎస్.మూర్తి, పి.వెంకటేశ్వరరావు, టి.సావిత్రి, ఐ.సుబ్రహ్మణ్యం, అప్పలనర్సయ్య, వై.రాము, సోమేశ్వరరావు, రాంబాబు, రాజేష్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.



రాజమహేంద్రవరం జిల్లా కోర్టు ప్రాంగణంలో పతాకావిష్కరణచేస్తున్న జడ్జి సునీత



రాజమహేంద్రవరం రూరల్ కలెక్టరేట్ వద్ద...



సీతానగరంలో విద్యార్థుల ర్యాలీ



గోకవరంలో...

చినుకులకే చారిత్రక నగరం ముంపు

సిపిఎం జిల్లా కార్యదర్శి అరుణ్

ప్రజాశక్తి- రాజమహేంద్రవరం ప్రతినిధి




చిన్నపాటి వర్షానికే రాజమహేంద్రవరం నగరం ముంపుబారిన పడుతుందని, ప్రజలు తీవ్ర అసౌకర్యానికి గురౌతున్నారని సిపిఎం జిల్లా కార్యదర్శి టి.అరుణ్ తెలిపారు. మంగళవారం మధ్యాహ్నం కురిసిన వర్షానికి ముంపునకు గురైన శ్యామల సెంటర్ పరిసర ప్రాంతాలను అరుణ్ సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. నగరంలో ప్రధాన ప్రాంతాల్లో శ్యామలా సెంటర్ ఒకటని గుర్తు చేశారు. 15 నిమిషాలు కురిసిన వర్షానికి రెండు అడుగుల మేర నీరు నిలబడిపోయిందన్నారు. పాదచారులు, ద్విచక్ర వాహనదారులతో పాటు కార్లలో వెళ్లే వారికి సైతం ఇబ్బందులు తప్పడంలేదన్నారు. అనేక కూడళ్లలో ఇదే దుస్థితి నెలకొందని వివరించారు. నగరాన్ని రూ.125 కోట్లతో చేసిన అభివృద్ధి ఇదేనా? అని ప్రశ్నించారు. ప్రజలకు తాగునీటి సౌకర్యాలను మెరుగుపర్చడం, డ్రెయినేజీ వ్యవస్థను ఆధునికీకరించడం వంటి ప్రాథమిక అవసరాలను తీర్చడంలో విఫలమయ్యారన్నారు. నగర అభివృద్ధి అంటే ప్రజలకు కావాల్సిన మౌలిక సదుపాయాలు కల్పించడమని గుర్తు చేశారు. డ్రెయినేజీ ఆధునికీకరణకు నయాపైసా ఖర్చు చేయలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. డివైడర్లు ఏర్పాట్లు, వాటిలో మొక్కలు ప్రారంభోత్సవాల పేరుతో ప్రజాధనం వృథా చేశారన్నారు. ఇప్పటికైనా కళ్లు తెరవాలని, నగర ప్రజలను ముంపు నుంచి కాపాడాలని కోరారు.

విద్యార్థులకు బహుమతులు అందజేత'

ప్రజాశక్తి - కడియం

మండలంలోని మాధవరాయుడుపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సర్పంచ్ అన్నందేవుల వీరవెంకటసత్యనారాయణ(చంటి) స్వాతంత్ర్య దినోత్సవాన్ని పురస్కరించుకొని జాతీయ పతాకాన్ని ఆవిష్కరించారు. పాఠశాలలో నిర్వహించిన వివిధ ఆటల పోటీల్లో విజేతలకు బహుమతులు అందించారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి సభ్యులు గొల్లపల్లి మునిశ్రీను, పాఠశాల చైర్మన్ పడాల బాబి, ఉండమట్ల దుర్గారావు, సింగం రాంబాబు, పాఠంశెట్టి వెంకన్న, సింగన బ్రహ్మాజీ, ఉండమట్ల శ్రీరాములు, వార్డు సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

కార్టూ'నిజం'



శ్రావ్యకు రూ.32.5 లక్షల వేతనంతో కొలువు

ప్రజాశక్తి - రాజమహేంద్రవరం రూరల్



ధనమేరా అన్నిటికీ మూలం.. అనేది పాత సామెత..'చదువే రా అన్నిటికి మూలం అనేది కొత్త సామెత. ఈ సామెతను నిజం చేసింది. రాజమహేంద్రవరం రూరల్ ధవళేశ్వరం గ్రామానికి చెందిన కొటికెలపూడి శ్రీసాయిశ్రావ్య. నిర్దిష్టమైన ప్రణాళిక, కష్టపడే తత్వం ఉంటే ఎంతటి ఉన్నత శిఖరాలైన ఆలవోకగా అందుకోవచ్చని నిరూపించింది ఈ విద్యాకుసుమం. శ్రావ్య శ్రీ విష్ణు కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ ఫర్ ఉమెన్‌లో సిఎస్ఇలో బిటెక్‌ను 2023 సంవత్సరానికి 9.44 సిజిపిఎతో పూర్తి చేసింది. క్యాంపస్ ప్లేస్‌మెంట్‌లో భాగంగా ఫ్లిప్‌కార్ట్ మల్టీ నేషనల్ కంపెనీలో జరిగిన ఇంటర్వ్యూలో పాల్గొంది. సత్తా చాటి రూ.32.57 లక్షల వేతనంతో కూడిన కొలువును సొంతం చేసుకుంది. ఇంత అత్యధిక వేతనంతో కొలువు రావడం పట్ల విష్ణు ఇంజినీరింగ్ మహిళా కళాశాల యాజమాన్యం, అధ్యాపకులు హర్షం వ్యక్తం చేశారు. శ్రావ్యకు శుభాకాంక్షలు తెలియజేశారు. శ్రావ్య తండ్రి కెఎస్-ఎస్.రాజారావు సూర్య తెలుగు దినపత్రిక ఎపి రీజినల్ మేనేజర్‌గా పనిచేస్తున్నారు. తల్లి శ్రీరమణి సంధ్య గృహిణి. వీరి పెద్ద కుమార్తె అయిన శ్రావ్య చిన్నతనం నుంచి చదువులో రాణించింది. రాజమహేంద్రవరంలో శ్రీగౌతమి స్మార్ట్ స్కూల్‌లో పదోతరగతి వరకూ చదివింది. పదో తరగతిలో పదికి పది గ్రేడ్ పాయింట్లు సాధించింది. అనంతరం తిరుమల జూనియర్ కాలేజీలో ఇంటర్ 983 మార్కులతో పూర్తి చేసింది. జెఇఇ మెయిన్స్‌లో 92.07 పర్సంటైల్‌తో రాణించింది. ఫ్లిప్ కార్ట్‌లో ఉద్యోగం రావడం సంతోషంగా ఉందని, విద్యాబుద్ధులు నేర్పించిన అధ్యాపకులకు కృతజ్ఞతలు తెలిపింది. బీటెక్ కోర్సులో భాగంగా వైజ్ ప్రోగ్రాం, సి అండ్ డాటా స్ట్రక్చర్స్ ప్రోగ్రాం వల్ల ఇంత మంచి ఉద్యోగం వచ్చిందని తెలిపింది.

సేవలకు సత్కారం

వివిధ రంగాల్లో ఉత్తమ సేవలు అందించిన ఉద్యోగులకు, అధికారులకు సేవ పురస్కారాలు అందించారు. రాజమహేంద్రవరంలో జరిగిని స్వాతంత్ర్య దినోత్సవ వేడుకల్లో మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత వీటిని అందించారు.

గోకవరం : పిఎస్.అప్పలరాజు ఉత్తమ పథక సంచాలకుల అవార్డును మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా అందుకున్నారు. ఆయన మండలంలోని మహాత్మా గాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం అదనపు కార్యక్రమ అధికారిగా, కొవ్వూరు క్లస్టర్ సహాయ పథక సంచాలకులుగా(ఎపిడి)గా విధులు నిర్వహిస్తున్నారు. ఎంపిపి సుంకర శ్రీవల్లి, ఎంపిడిఒ కె.పద్మజ్యోతి, పలువురు అధికారులు, ఉపాధి సిబ్బంది ఆయనకు అభినందనలు తెలిపారు.

కొవ్వూరు రూరల్ : స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా మంత్రి వేణు, కలెక్టర్ మాధవీలత చేతుల మీదుగా మండలానికి చెందిన పలువురు అధికారులు ఉత్తమ సేవా పురస్కారాలు అందుకున్నారు. ఆర్‌డిఒ ఎస్.మల్లిబాబు, డిఎస్‌పి విఎస్ఎన్.వర్మ, సిఐలు వి.జగదీశ్వరరావు, వై.వి.రమణ, డిఎల్‌డిఒ పి.శాంతామణి, డిప్యూటీ డిఎంహెచ్ఒ జి.వరలక్ష్మి, కమిషనర్ బి.శ్రీకాంత్, విద్యుత్ శాఖకు సంబంధించి పి.అచ్యుతాచారీ, సిహెచ్.శ్రీనివాస్,హౌసింగ్‌కు సంబంధించి ఎం.శ్రీనివాసరావు, చాంబర్లీన్, ప్రిన్సిపల్ జె.సునీత, వైద్య విభాగంలో ఎస్.ధర్మరాజు, పి.శ్రీనివాస్, సచివాలయం నుంచి ఆర్.జగన్నాధం, ఎంటిబి.కోటేశ్వరరావు, ఐసిడిఎస్ నుంచి వై.భాగ్యకుమారి, విఆర్ఒ ఎస్‌కె.హుస్సేన్, మత్స్యశాఖ నుంచి ఎస్‌కె.రిష్వద్, తహశీల్దార కార్యాలయం నుంచి ఎం.సతీష్‌కుమార్, సహకరా శాఖ నుంచి ఎం.కృష్ణవేణి, మున్సిపల్ కార్యాలయం నుంచి కె.పద్మజ, కె..రమణ, ఎస్ఐ పి.రవీంద్ర, రెవెన్యూ నుంచి ఎస్.సత్యనారాయణ, ఔట్‌సోర్సింగ్ నుంచి నక్కా వెంకటరత్నం, రవాణా శాఖ నుంచి ఎమ్.డి.జమీర్, వైద్య శాఖ నుంచి బేబిలక్ష్మీనారాయణ, ఫైర్ డిపార్ట్‌మెంట్ నుంచి కె.విజయరత్నం, ఆర్‌టిసి ఎమ్‌డి వైడి.రావు, ఎమ్‌డి,రఫిల్లా, రెవెన్యూ శాఖ నుంచి ఎం.శ్రీనివాసరావు, మెప్మా నుంచి ఎవివిఎస్ .భవాని అవార్డులు అందుకున్నారు. **కడియం** మండలంలోని మురమండ గ్రామ ఉద్యాన సహాయకునిగా పనిచేస్తున్న సిహెచ్.సతీష్‌కుమార్, ఎంఇఒ లజపతిరాయ్, వేమగిరి-3 విఆర్ఒ ఎనుమల కుమారి, జేగురుపాడు విఆర్ఎ జి.వీర్రాజు తదితరులు ఉత్తమ సేవ పథకాలను అందుకున్నారు. **ఉండ్రాజవరం:** మండలంలోని వివిధ ప్రభుత్వ విభాగాల్లో ఉద్యోగులు అవార్డులు పొందారు. వీరిని ఎంపిపి పాలాటి యల్లారీశ్వరి, తహశీల్దార్ జి.కనకరాజు, ఎంపిడిఒ జివిఎస్ఆర్‌కె. రాజు అభినందించారు. మండల రీ సర్వే డిప్యూటీ తహశీల్దార్ ఎన్.జయలక్ష్మి, మండల సర్వేయర్ ఎంఎస్.నాగేంద్రబాబు, విలేజ్ సర్వేయర్ ఉండ్రాజవరం నాగేంద్ర, వేలివెన్ను విఆర్ఒ మురళి తదితరులు అవార్డులు సాధించారు. **పెరవలి :** మండలం కానూరు గ్రామానికి చెందిన కొమ్మిశెట్టి రామకృష్ణ ప్రసాదరావు తెలంగాణ రాష్ట్రం నల్గొండ జిల్లా అడిషనల్ ఎస్పీగా బాధ్యతలు నిర్వహిస్తున్నారు ప్రతిష్టాత్మమైన ఇండియన్ పోలీస్ మెడల్ ఆయన సాధించిన శుభ సందర్భంగా గ్రామానికి చెందిన పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు సర్పంచ్ భావన మధు పూర్ణచంద్, జడ్‌పిటిసి సభ్యులు కొమ్మిశెట్టి రామాంజని, వైసిపి మండల ఉపాధ్యక్షులు కొమ్మిశెట్టి రాము, కె.గోపి, టి.సురేష్, మాజీ సర్పంచ్ అంబటి లక్ష్మి తదితరలు అభినందనలు తెలిపారు. **గోపాలపురం :** మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో అడ్మినిస్ట్రేటివ్ అధికారి గా విధులు నిర్వహిస్తున్న జి.రాజమనోహర్ ఉత్తమ సేవా పురస్కారం అందుకున్నారు. ఏలూరు జడ్‌పి కార్యాలయంలో జడ్‌పి చైర్మన్ ఘంటా పద్మశ్రీ చేతుల మీదుగా ఆయన పురస్కారం అందుకున్నారు. ఈ సందర్భంగా ఎంపిపి ఉండవల్లి సత్యనారాయణ, ఎంపిడిఒ ఆర్.శ్రీదేవి, సీనియర్ అసిస్టెంట్ వెంకటేశ్వరరావు, జూనియర్ అసిస్టెంట్ అనిల్ తదితరులు ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.



ఉత్తమ సేవాపురస్కారం అందుకుంటున్న ఉపాధి ఎపిడి అప్పలరాజు



సిహెచ్.సతీష్‌కుమార్
ఉద్యాన సహాయకుడు, మురముండ



లజపతిరాయ్
ఎంఇఒ, కడియం



ఎనుమల కుమారి
విఆర్ఒ, వేమగిరి-3



ఏలూరు జడ్‌పి చైర్మన్ పద్మశ్రీ నుంచి అవార్డును స్వీకరిస్తున్న గోపాలపురం మండల పరిషత్ అడ్మినిస్ట్రేటివ్ అధికారి జి.రాజమనోహర్



జి.వీర్రాజు
విఆర్ఎ, జేగురుపాడు



ఎంఎస్.నాగేంద్రబాబు
సర్వేయర్, ఉండ్రాజవరం

నేరాలు ఘోరాలు

సముద్రంలో యువకుడు గల్లంతు

ప్రజాశక్తి-ఉప్పలగుప్తం

సముద్రంలో స్నానానికి దిగి యువకుడు గల్లంతైన సంఘటన ఇది. పోలీసుల కథనం ప్రకారం ఎస్.కొత్తపల్లి పంచాయతీ రాఘవుల పేటకు చెందిన కొప్పాడి సతీష్ డిగ్రీ చదువుతున్నాడు. ఆగస్టు 15 సందర్భంగా తన స్నేహితులు 15 మందితో కలిసి మంగళవారం ఎస్.యానం బీచ్‌కు వెళ్లారు. అనంతరం సముద్రంలో స్నానానికి దిగిన సతీష్ అలల తాకిడికి స్నేహితులే కళ్ళెదుటే గల్లంతయ్యాడు. సంఘటన తెలుసుకున్న అమలాపురం రూరల్ సిఐ వీరబాబు, ఎస్ఐ జి.వెంకటేశ్వరరావు, సిబ్బంది అక్కడకు చేరుకుని గాలింపు చర్యలు చేపట్టారు. రాత్రి అయినా సతీష్ ఆచూకీ లభ్యం కాలేదు. అతడి కోసం గాలిస్తున్న ఎస్ఐ తెలిపారు.

పేకాట శిబిరాలపై దాడులు

ప్రజాశక్తి-ఆత్రేయపురం

పేకాట శిబిరంపై మంగళవారం ఎస్ఐ బివై.కిరణ్ కుమార్ తన సిబ్బందితో మంగళవారం దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో ర్యాలి గ్రామం కేశవ స్వామి గుడి సమీపంలోనీ లాడ్జ్‌లో పేకాట ఆడుతున్న 9 మంది వ్యక్తులను అరెస్టు చేశారు. వారి వద్ద నుంచి రూ.22.390 వేల నగదు స్వాధీనం చేసుకుని, కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఆయన తెలిపారు.

మెట్టలో ఎండుతున్న వరి పొలాలు

ప్రజాశక్తి-కోటనందూరు

20 రోజుల నుంచి విస్తారంగా ఎండలు కాయడంతో వరి పొలాలు ఎండిపోయి బీటలు వాడడంతో మెట్ట ప్రాంత రైతులు గగ్గోలు పెడుతున్నారు. జూన్, జూలై నెలలో అల్పపీడన ప్రభావంతో విస్తారంగా వర్షాలు కురవడం వల్ల మండలంలో అల్లిపూడి, కాకరాపల్లి, గ్రామాలలో వరినట్లు వేశారు. మరో ఎనిమిది గ్రామాల్లో నారుమళ్ల వేయడానికి దుక్కులు దున్ని విత్తనాలు చల్లారు. మరికొన్నిచోట్ల దుక్కులు దున్నారు. బోర్లు సదుపాయం ఉన్న పల్లపు ప్రాంతాల్లోనూ వరి నాట్లు వేశారు. ఆగస్టు మొదటి వారం నుంచి విస్తారంగా ఎండల కాయడం వల్ల ఆకుమళ్లు ఎండిపోయాయి, వరి నాట్లు వేసిన పంట పొలాలన్నీ బీటలు వారాయి. తొక్కుదిండిన వరి పొలాలన్నీ ఎండిపోయాయి. దీనితో దిక్కుతోచని పరిస్థితుల్లో మెట్ట ప్రాంత రైతాంగం తీవ్ర మనోవేదనకు గురవుతున్నారు. ఇప్పటికే వరి విత్తనాలు క్రిమిసంహారక మందులు రేట్లు విపరీతంగా పెరిగిపోయాయని అన్నారు. డీజిల్ ధరలు అధికంగా పెరిగిపోవడంతో ట్రాక్టర్‌తో దుక్కు దున్నడానికి ఒక్కొక్క గంటకు రూ.1100 వరకు వసూలు చేస్తున్నారని రైతులు ఆవేదన చెందుతున్నారు. ఇప్పటికే ఒక్కక్క ఎకరానికి రూ.15000 వరకూ పెట్టుబడి పెట్టామన్నారు. కష్టపడి పంటలను సాగు చేస్తున్నప్పటికీ వాతావరణం సహకరించకపోవడంతో వరి పంటలన్నీ ఎండిపోయి బీటలు వారాయని ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఆదిలోనే హంస పోతున్నట్లుగా తొలి దశలోనే పొలాలు ఎండిపోవడంతో ప్రభుత్వమే రైతులను ఆదుకోవాలని వారు కోరుతున్నారు.


అల్లిపూడిలో ఎండిపోయి బీటలు వారిన వరి పొలం


అవార్డులు అందజేస్తున్న అధికారులు

తపాలా శాఖలో 2023-ఎక్సలెన్స్ అవార్డులు

ప్రజాశక్తి-కాకినాడ

డిపార్ట్‌మెంట్ ఆఫ్ పోస్ట్స్ డివిజనల్ ఎక్సెన్స్ అవార్డ్స్ 2022-2023 కార్యక్రమం స్థానిక సూర్య కళా మందిరంలో మంగళవారం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కాకినాడ డివిజన్ అధికారి చుక్కా శ్రీనివాస్ రావు ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ తపాలా శాఖలో అంకిత భావంతో పనిచేసే ఉద్యోగుల్లో ఉత్సాహాన్ని నింపి ప్రోత్సాహం అందించేందుకు గాను ఈ అవార్డులు అందజేశామని చెప్పారు. పెరిగిన పోటీ ప్రపంచంలో ప్రైవేట్ కార్పొరేట్ సంస్థలు ఎన్ని వచ్చినా నేటికీ తపాలా శాఖ ప్రాధాన్యత ఏమాత్రం తగ్గలేదన్నారు. పోటీని తట్టుకుని ప్రజలకు ఇంకా దగ్గరయ్యేందుకు తపాలా శాఖ కొత్త కొత్త ఆవిష్కరణలు రూపొందిస్తోందన్నారు. పోస్టల్ శాఖ కార్యకలాపాల్లో నిబద్ధతతో పనిచేస్తున్న ఉద్యోగులను గుర్తించి వారికి సముచిత గౌరవం ఇస్తామన్నారు. ఈ కార్యక్రమంలో పోస్టల్ శాఖ పబ్లిక్ రిలేషన్ అధికారి మూర్తి పాల్గొన్నారు.

యానాం వార్తలు


వందనం చేస్తున్న మంత్రి లక్ష్మీనారాయణన్, ఎంఎల్ఎ అశోక్

యానాంలో ఘనంగా స్వాతంత్య్ర దినోత్సవం

ప్రజాశక్తి - యానాం

యానాంలో స్వాతంత్ర్య దినోత్సవాలను మంగళవారం ఘనంగా నిర్వహించారు. స్థానిక జిఎంసి బాలయోగి క్రీడా మైదానంలో పుదుచ్చేరి ప్రజాపనులశాఖ మంత్రి లక్ష్మీనారాయణ ముఖ్య అతిథిగా వేడుకల్లో పాల్గొన్నారు. యానాం ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్‌తో కలిసి జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. అనంతరం పోలీసుల గౌరవవందనం స్వీకరించారు. మంత్రి, ఎంఎల్ఎతో పాటు ప్రాంతీయ పరిపాలనాధికారి మునిస్వామి, ఎస్‌పి రఘునాయగం శాంతి కపోతాలను, త్రివర్ణ బెలూన్లను గాలిలోకి ఎగురవేశారు. పోలీసులు, హోమ్ గార్డులు, ఆయా పాఠశాలలకు చెందిన స్కౌట్ దళాలు భారీ కవాతు నిర్వహించాయి. పలు పాఠశాలలు విద్యార్థినులు వివిధ నృత్యాలను ప్రదర్శించారు. ఈ నృత్యాలు ఆద్యంతం అందరినీ అలరించాయి. ఉత్తమ కవాతు, నృత్య ప్రదర్శనలకు మంత్రి, ఎంఎల్ఎ బహుమతులు, మెమెంటోలు అందచేశారు. ముందుగా మంత్రి లక్ష్మీ నారాయణన్ స్వాతంత్ర్య దినోత్సవ సందేశాన్ని ఇచ్చారు. స్థానిక ప్రముఖులు, నాయకులు, అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు. ఎంఎల్ఎ గొల్లపల్లి ఆయన కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేశారు. లయన్స్ క్లబ్ పిల్లరాయ యానాం, నెహ్రూ యువ కేంద్ర, రీజెన్సీ పబ్లిక్ స్కూల్, శ్రీవేద, డ్రీమ్స్ పాఠశాలలో స్వాతంత్ర దినోత్సవాలు ఘనంగా జరిగాయి.

జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ

ప్రజాశక్తి - యానాం

స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా యానాం ఓల్డ్ ఏజ్ హోమ్ ఆధ్వర్యంలో ఓల్డ్ ఏజ్ హెూం వ్యవస్థాపకులు, పుదుచ్చేరి ప్రభుత్వ ఢిల్లీ ప్రత్యేక ప్రతినిధి మల్లాడి కృష్ణారావు తన అభిమానులతో కలిసి జాతీయ జెండాలతో బైక్ ర్యాలీ నిర్వహించారు. యానాం ప్రధాన రహదారుల్లో ర్యాలీని కొనసాగించారు. ఈ కార్యక్రమంలో మల్లాడి అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

సెప్టెంబర్ 4 నుంచి ధ్రువపత్రాల పరిశీలన

ప్రజాశక్తి - యానాం

అప్పర్ డివిజినల్ క్లర్క్ (యూడీసీ) పోస్టులకు ఎంపికైన అభ్యర్థుల ధ్రువపత్రాలను సెప్టెంబర్ 4 నుంచి 7వ తేదీ వరకూ పుదుచ్చేరి సెక్రటేరియట్లోని మూడో అంతస్తులో ఉన్న కాన్ఫరెన్స్ హాలులో పరిశీలించనున్నట్లు డిపార్ట్ మెంట్ ఆఫ్ పర్సనల్ అండ్ అడ్మినిస్ట్రేటివ్ రిఫామ్స్ కార్యదర్శి వి.జయశంకర్ ఒక ప్రకటనలో తెలిపారు. అభ్యర్థులు తమ ఒరిజినల్ సర్టిఫికెట్లతో పాటు ఒక సెట్ అటెస్టెడ్ జిరాక్స్ కాపీలు, ఎస్ఎస్‌సి, నివాస, కమ్యూనిటీ సర్టిఫికెట్లను వెంట తెచ్చుకోవాలన్నారు.

విద్యార్థులకు పురస్కారాల ప్రదానం

ప్రజాశక్తి -కరప

కరప నక్క సూర్యనారాయణమూర్తి జిల్లా పరిషత్ హైస్కూల్ విద్యార్థులకు జడ్‌పిటిసి వై.సుబ్బారావు, ఎంపిపి పి.శ్రీలక్ష్మి మంగళవారం ప్రోత్సాహక బహుమతులు అందజేశారు. 1992-93లో నక్కా సూర్యనారాయణ మూర్తి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుకున్న పూర్వ విద్యార్థులు రూ.లక్ష నిధిని బ్యాంక్‌లో డిపాజిట్ చేశారని, ఆ వడ్డీ, ఫ్రెండ్స్ సహకారంతో దాదాపు సంవత్సరానికి రూ.20,000 సాయం అందిస్తున్నామని తెలిపారు. ఈ సంవత్సరం వరకూ చింతా నారాయణ మూర్తి తన మాతృమూర్తి జ్ఞాపకార్థం పదో తరగతి 1, 2, 3, 4 నలుగురికి జ్ఞాపికలను బహూకరించారు. గురజనాపల్లిలో పబ్బినీడి పాపారావు జిల్లా ప్రజా పరిషత్ హైస్కూల్లో పదో తరగతి ప్రథమ, ద్వితీయ, తృతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు మానవత్వం స్వచ్ఛంద సేవా సంస్థ జనరల్ సెక్రెటరీ జెఎన్టియు ప్రొఫెసర్ డాక్టర్ శివరామకృష్ణ వారి తాతయ్య పేరు మీద మెడల్స్ సర్టిఫికెట్స్ ప్రైజ్ మనీ అందజేశారు. మానవత్వం అధ్యక్షులు చక్కపల్లి ప్రభాకర్ ప్రథమ ద్వితీయ తతీయ స్థానాల్లో వచ్చిన విద్యార్థులకు స్మార్ట్ బ్రాండ్ వాచ్‌లను ఉచితంగా అందజేశారు. మానవత్వం సలహాదారులు పబ్బినీడి సాంబ వారి తండ్రి పేరుమీద పబ్బినీడి వెంకటేశ్వరరావు మెమోరియల్ అవార్డు కింద ప్రైజ్ మనీ, మరొక సలహాదారులు పబ్బినీడి కనకరాజు ప్రైజ్ మనీని స్కూలు గ్రంథాలయ నిమిత్తం అందజేశారు. ఈ కార్యక్రమంలో చింతపల్లి జ్యోతి, మద్దూరి సత్యలక్ష్మి, మాధవరపు ప్రసాద్, కూనపురెడ్డి శ్రీనివాస్ పాల్గొన్నారు.



పురస్కారాలు అందిస్తున్న జెడ్‌పిటిసి


అందోళన చేస్తున్న విద్యార్థులు

బడి, అంగన్‌వాడీ ఏర్పాటు చేయాలి

ప్రజాశక్తి - జగ్గంపేట రూరల్

మండలంలోని రంగవల్లి నగర్ కాలనీలో సుమారు 150 మందికి పైగా బడి ఈడు పిల్లలు ఉన్నారని, ఆ పిల్లలకు ప్రైమరీ, అంగన్వాడి స్కూలు ఏర్పాటు చేయాలని మంగళవారం రంగవల్లి నగర్‌లో ఎపి రైతు కూలీ సంఘం, పిడిఎస్‌యు ఆధ్వర్యాన ఆందోళన చేపట్టారు. ఎపి రైతు కూలీ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కర్నాకుల వీరాంజనేయులు మాట్లాడుతూ దశాబ్దాల కాలంగా ఈ కాలనీలో నిరుపేదలు జీవనం సాగిస్తున్నారని తెలిపారు. ఈ కాలనీలో మౌలిక వసతులు డ్రైనేజీలు, రోడ్లు, కుళాయిలు ఏర్పాటు చేయాలని అనేకమార్లు ప్రభుత్వాధికారులకు విన్నవించుకున్నా ఫలితం శూన్యమన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ప్రధాన కార్యదర్శి కడితి సతీష్, రైతు కూలీ సంఘం నాయకులు సురేష్, సోమరాజు, మహిళా సంఘం నాయకులు దేవి, సుబ్బలక్ష్మి పాల్గొన్నారు.


విజేతలకు బహుమతులు అందజేస్తున్న ప్రతినిధులు

సామర్లకోటలో 1వ వార్డు ఏకగ్రీవం

ప్రజాశక్తి-సామర్లకోట రూరల్

సామర్లకోట మండలం పరిధిలో నామినేషన్ల ప్రక్రియ ముగిసిన అనంతరం పవర 5వ వార్డుకు కోట లక్ష్మీదుర్గ ఏకగ్రీవంగా సింగిల్ నామినేషన్‌తో ఏకగ్రీవవంగా ఎన్నికయ్యారు. చంద్రంపాలెం నాలుగో వార్డుకు తలారి వెంకట సుబ్బారావు, తోట మణికంఠలు పోటీలో ఉండగా వేట్లపాలెం 14వ వార్డుకు కాకాడ రవి శేఖర్, బత్తిన ఏసుబాబు, బొబ్బరాడ రాజులు త్రిముఖ పోటీలో ఉన్నట్లు స్టేజ్-1 రిటర్నింగు అధికారులు పివిఆర్ మణిదీప్, జి.శ్రీనివాసరావు తెలిపారు. ఈ నెల 19న శనివారం ఉదయం 7 గంటల నుంచి మధ్నాహ్నం 1గంట వరకూ పోలింగు, 2 గంటల తరువాత కౌంటింగ్ చేపట్టిన ఫలితాలు ప్రకటించనున్నట్లు వారు తెలిపారు.

విజేతలకు బహుమతుల ప్రదానం

ప్రజాశక్తి-పెద్దాపురం

స్థానిక పట్టాభి అగ్రో ఫుడ్స్ లోహిత బ్రాండ్ ఆధ్వర్యంలో స్వాతంత్ర దినోత్సవం సందర్భంగా పాఠశాలల విద్యార్థులకు నిర్వహించిన చిత్రలేఖనం పోటీల్లో విజేతలకు మంగళవారం బహుమతులు అందజేశారు. జవహర్లాల్ నెహ్రూ మున్సిపల్ హైస్కూల్ ప్రధానోపాధ్యాయిని కె.శ్రీదేవి అధ్యక్షతన జరిగిన సభలో సంస్థ డిజిఎం జి.వెంకటరమణ, సుబ్రహ్మణ్యం ద్వారా విజేతలకు బహుమతులు అందజేశారు. ఈ పోటీల్లో బహుమతిలు సాధించిన కె.సాయి వీరేంద్ర(ప్రథమ), సిహెచ్.సాయి సూర్య(ద్వితీయ), పి.ఉదయ చంద్రిక (తతీయ), ఎన్.సందీప్, (ప్రత్యేక), అరవింద సాయి (ప్రత్యేక)ను అందరూ అభినందించారు. ఈ కార్యక్రమంలో డ్రాయింగ్ టీచర్ భాస్కరమూర్తి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

బాలబాలాజీని దర్శించుకున్న నగరం ఎస్ఐ సురేష్

ప్రజాశక్తి-మామిడికుదురు

అప్పనపల్లి శ్రీ బాల బాలాజీ స్వామిని నూతనంగా బాధ్యతలు స్వీకరించిన నగరం ఎస్ఐ పివిఎస్ఎస్ఎన్.సురేష్ మంగళవారం దర్శించుకున్నారు. ఆలయ అర్చకులు ఆశీర్వచనాలు చేయగా సహాయ కమిషనర్ జి.మాధవి, ఛైర్మన్ చిట్టూరి రామకృష్ణ, ఎస్ఐకు శ్వేత వస్త్రాలతో సత్కరించి స్వామివారి చిత్రపటం ప్రసాదం అందజేశారు. అనంతరం ఎస్ఐ రాజోలు ఎంఎల్ఎ రాపాక వరప్రసాద్ ను మర్యాదపూర్వకంగా కలసి బోన్సాయ్ మొక్క అందించి శుభాకాంక్షలు తెలిపారు.


ఎస్ఐసురేష్‌ను సత్కరించిన దృశ్యం


మజ్జిగ పంపిణీ చేస్తున్న ప్రతినిధులు

మజ్జిగ ప్యాకెట్ల పంపిణీ

ప్రజాశక్తి - యానాం


స్థానిక బాలయోగి స్టేడియంలో స్వాతంత్ర దినోత్సవాలను తిలకించడానికి వచ్చిన ప్రజలకు, విద్యార్థులకు ఎంఎల్ఎ గొల్లపల్లి శ్రీనివాస్ అశోక్ అభిమానులు మంగళవారం సుమారు 2 వేలు అమూల్ మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేశారు .ఎండ వేడిమి ఎక్కువ ఉండడంతో దాహార్తిని తీర్చేందుకు బొండాడ సుబ్రహ్మణ్యం సహకారంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు.

విద్యార్థులకు టీ షర్ట్స్ అందజేత

ప్రజాశక్తి- యు.కొత్తపల్లి

ఆటల్లో ప్రతిభ చూపుతున్న ఉప్పాడ కొత్తపల్లి హైస్కూల్లో పేద విద్యార్థులకు మంగళవారం స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో టీషర్ట్స్, షూస్ అందించారు. వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు పలువురికి టీ షర్టులు అందించగా వాకర్స్ క్లబ్ సభ్యులు టీ షర్టులు, షూస్ అందించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరుపేద విద్యార్థులు ఆటలాడేందుకు మొక్కువ చూపుతున్న వారికి సరైన సౌకర్యాలు లేకపోవడంతో దానియల్ అనే క్రీడాకారుడు తమ దృష్టికి తీసుకురావడంతో తమ వంతు సాయం అందించినట్టు చెప్పారు. ఎవరైనా పేద విద్యార్థులు ఉండి ఆటలు ఆడేందుకు ముందుకు వస్తే వారిని ప్రోత్సహించే విధంగా వాకర్స్ క్లబ్ ముందుంటుందని హామీ ఇచ్చారు. విద్యార్థులకు ఉపయోగపడే సామాగ్రి కావాలని తమ దృష్టికి తీసుకువస్తే వాకర్స్ క్లబ్ ఆధ్వర్యంలో అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపిపి మాదిరెడ్డి దొరబాబు, వాకర్స్ క్లబ్ గౌరవాధ్యక్షులు చోడిశెట్టి సతీష్, అధ్యక్షులు, కొవ్వూరి విజయ్, బంధన మణికంఠ, జగన్నాథం, బద్రి సానా నాగు పాల్గొన్నారు.


విద్యార్థులతో వాకర్స్ క్లబ్ సభ్యులు


రాజీవ్ గృహకల్ప కాలనీలో గుంపులుగాతిరుగుతున్న కుక్కలు

కుక్కల స్వైరవిహారం

బెంబేలెత్తిపోతున్న ప్రజలు

ప్రజాశక్తి-మండపేట

మండపేట పట్టణ, గ్రామీణల్లో కుక్కలు స్వైరవిహారం చేస్తుండటంతో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు. రోడ్డు మీద నడవాలంటే భయపడిపోతున్నారు. ఇటీవల కాలంలో కుక్కలు విపరీతంగా పెరిగిపోయాయి. పదుల సంఖ్యలో గుంపులు గుంపులుగా రోడ్లపై తిరుగుతూ వాహనాదారులు, పాదచారులను ముప్పుతిప్పలు పెడుతున్నాయి. ద్విచక్రవాహనాల వెనుక పరిగెత్తి వారిపై దాడి చేస్తున్నాయి. దీంతో వాటిని తప్పించుకొనే నేపథ్యంలో వాహనచోదకులు ప్రమాదాల బారిన పడుతున్నారు. పలు వీధులలో కుక్కలు గుంపులుగా సంచరిస్తుండటంతో ఎప్పుడు ఎవరి మీద దాడి చేస్తాయోనన్న ప్రజలు భయంతో వణికిపోతున్నారు. సుమారు 10 నుండి 20 కుక్కలు గుంపులు గుంపులుగా తిరుగుతూ విద్యార్థులకు, బాటసారులపై దాడి చేస్తున్నాయి.

గతంలో కుక్కల దాడిలో చిన్నారి ఒకరు ప్రాణాలు కోల్పోవడం, పలువురు వీటి దాడిలో గాయపడిన సంఘటనలు ఉన్నాయి. కొన్ని కుక్కలు పిచ్చి పట్టి తిరుగుతున్నాయని అధికారులు చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు. అంతేకాకుండా రాత్రి సమయాల్లో ఇవి అరుస్తుండటంతో తీవ్ర భయాందోళన చెందుతున్నామని పట్టణ, గ్రామీణ ప్రాంతాల్లోని కాలనీల వాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా పాలకులు, అధికారులు స్పందించకుంటే వీటి దాడికి మరి కొంతమంది గాయలపాలు కాకా తప్పదని ప్రజలు అంటున్నారు. కనీసం కుక్కల సంతానోత్పత్తిని అరికట్టి, వాటి సంఖ్యను తగ్గించే చర్యలు చేపట్టాలని నాయకులను, అధికారులను ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

సిసి రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

అమలాపురం రూరల్ మండలం పేరూరు భీమభక్తునిపాలెం, పేరూరు పేట లలో సుమారు రూ. 3 లక్షల పంచాయతీ నిధులతో నిర్మిస్తున్న సిసి రోడ్డు పనులకు గ్రామ సర్పంచ్ దాసరి అరుణడేవిడ్ మంగళ వారం శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించినారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ సభ్యులు చోల్లంగి సబ్బురాం, దొంగ ఆంజనేయులు, స్థానిక వైసిపి నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.


పేరూరులో శంకుస్థాపన చేస్తున్న సర్పంచ్ అరుణ


బండారుకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలుపుతున్న బుల్లియ్య

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షునికి ఘన సత్కారం

ప్రజాశక్తి-అంబాజీపేట

టిడిపి రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు కొత్తపేట ఇంచార్జ్ బండారు సత్యానందరావు ను అంబాజీపేట ఎన్‌టిఆర్ యువసేన అధ్యక్షులు వక్కలంక బుల్లియ్య ఆధ్వర్యంలో టిడిపి శ్రేణులు ఘనంగా సత్కరించి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయనకు జ్ఞాపిక అందజేసి స్వీట్లు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌సి నాయకులు చిన్నం బాల విజయారావు, బండారు సత్తిబాబు, ధర్నాల రామకృష్ణ, వీరబాబు గల్లా అశోక్, మోకా శ్రీను, బండారుకు శుభాకాంక్షలు తెలిపారు.

పల్లెల్లో పారిశుధ్య లోపం

ప్రజాశక్తి-ఆత్రేయపురం

గ్రామాల్లో పారిశుధ్యం లోపించింది. డ్రైనేజీల్లో ఖాళీ ప్రదేశాలలో ఎక్కడపడితే అక్కడ ప్లాస్టిక్ వ్యర్థాలు ఉండడంతో వాటిలో వర్షపు నీరు నిల్వ ఉండి దోమలు ఉత్పత్తి లార్వా తయారవుతోంది. దీంతో దోమల బారిన పడి అనేకమంది రోగాల బారిన పడుతున్నారు ప్రతిశుక్రవారం వైద్య సిబ్బంది డ్రై డే కార్యక్రమం సక్రమంగా నిర్వహించకపోవడం పంచాయితీ పాలకులు గ్రామాలపై దృష్టి పెట్టకపోవడం పారిశుధ్యాన్ని మెరుగుపరిచేందుకు పంచాయతీలలో నిధులు లేకపోవడం వంటి సమస్యలు పట్టిపీడించడంతో ప్రజల రోగాల బారిన పడి రూ.వేలకు వేలు మూల్యం చెల్లించు కుంటున్నారు. గ్రామాల్లో ఉంటూ ఎప్పటికప్పుడు అంటురోగాలు ప్రబల కుండా అధికారులు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.


ప్లాస్టిక్ గ్లాసుల్లో వృద్ధి చెందుతున్న లార్వా

మోడీ, జగన్‌లను సాగనంపాలి

సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు దేగా ప్రభాకర్

ప్రజాశక్తి - అమలాపురం

కేంద్రంలో మోడీ, రాష్ట్రలో జగన్‌లను ఇంటికి సాగనంపాలని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ అన్నారు. మోడీ, జగన్ అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ రాష్ట్రాన్ని కాపాడండి , దేశాన్ని రక్షించండి అంటూ సిపిఐ రాష్ట్ర కార్యదర్శి రామకృష్ణ ఆధ్వర్యంలో ఈనెల 17న విశాఖలో బస్సుయాత్ర ప్రారంభమవుతుందని ఆయన తెలిపారు. అమలాపురంలో మంగళవారం నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ యాత్ర రాష్ట్రంలో 26 జిల్లాల్లో పర్యటించి వచ్చే నెల 8న తిరుపతిలో భారీ బహిరంగ సభతో ముగుస్తుందని తెలిపారు. సిపిఐ బస్సు యాత్రను ఈనెల 17న విశాఖలో ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమరజిత్ కౌర్ ప్రారంభిస్తారని తెలిపారు. సెప్టెంబర్ 8న తిరుపతిలో జరిగే ముగింపు సభకు జాతీయ ప్రధాన కార్యదర్శి డి.రాజా హాజరవుతారన్నారు. కేంద్రంలో నరేంద్ర మోడీ ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజల సంపదను కార్పొరేట్ శక్తులైన అదానీ, అంబానీలకు కారు చౌకగా కట్టబెడుతున్నారన్నారు.ప్రభుత్వ రంగ సంస్థలను నిర్వీర్యం చేస్తున్నారని విమర్శించారు. 32 మంది ఆత్మబలిదానంతో సాధించుకున్న విశాఖ ఉక్కును ప్రయివేటీకరణ చేయడం ద్వారా కార్మిక వర్గానికి తీరని ద్రోహం తలపెడుతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. లక్ష మంది ప్రత్యక్షంగా పరోక్షంగా ఈ పరిశ్రమపై ఉపాధి పొందుతున్నారన్నారు. గంగవరం పోర్టులో ప్రభుత్వ వాటాను అదానీకి అమ్మడం ద్వారా విశాఖ ఉక్కు ముడి ఖనిజం రవాణా కాకుండా అడ్డుకొని విశాఖ ఉక్కు పరిశ్రమకు నష్టాలు చూపిస్తున్నారని ఆరోపించారు. విభజన హామీలైన రాష్ట్రానికి ప్రత్యేక హోదా, ఉత్తరాంధ్ర సుజల స్రవంతి, వెనుకబడిన ప్రాంతాల ప్రత్యేక ప్యాకేజీ, కడప ఉక్కు ఫ్యాక్టరీ ఇచ్చిన హామీలను అటకెక్కించి రాష్ట్రానికి మోడీ తీరని నష్టం చేకూర్చారన్నారు. రాష్ట్రానికి తీరని అన్యాయం జరుగుతున్నా ముఖ్యమంత్రి జగన్ కేంద్రాన్ని నిలదీయలేని అసమర్థుడు అని ఎద్దేవా చేశారు. అనంతరం సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు తాటిపాక మధు మాట్లాడారు. రాష్ట్రంలో దళితులు, మైనారిటీలు, ప్రతిపక్షాలపై దాడులు ఎక్కువయ్యాయని ఆందోళన వ్యక్తం చేశారు. జిఒ 1 రద్దు పై రాష్ట్ర హైకోర్టు మొట్టికాయలు వేసినా వైసిపి పాలనలో మార్పు లేకపోవడం దారుణమన్నారు ఈ సమావేశానికి జిల్లా కార్యవర్గ సభ్యులు పి.రాము అధ్యక్షత వహించారు. ఈ సమావేశంలో దేవా రాజేంద్రప్రసాద్, శీలం వెంకటేష్, నిమ్మకాయల శ్రీనివాస్, కె.రామకృష్ణ, రవికుమార్, చెల్లిబోయిన శ్రీనివాస్, వెంకటేష్ సత్తి రాజు జంపన ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.


ప్రధానోపాధ్యాయులకు విరాళం అందజేస్తున్న పూర్వ విద్యార్థులు

ఉన్నత పాఠశాలకు రూ.25 వేల విరాళం

ప్రజాశక్తి-అమలాపురం రూరల్

స్వాతంత్ర్య దినోత్సవ సందర్భంగా అమలాపురం రూరల్ మండలం పేరూరు డిఎన్.శెట్టి, డివి.రెడ్డి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల కు మంగళవారం 1996-1997 బ్యాచ్ పూర్వ విద్యార్థుల తరపున ప్రధానోపాధ్యాయులు మట్టపర్తి పురుషోత్తం రాజు కు సెంట్రల్ సౌండింగ్ సిస్టం ఏర్పాటుకు రూ.25 వేలు విరాళం అందించారు . ఈ కార్యక్రమంలో పేరెంట్స్ కమిటీ చైర్మన్ కడలి భాస్కర రావు, పేరూరు పంచాయతీ ఉప సర్పంచ్ కుడుపూడి సత్యనారాయణ, ఎంపిటిసి సభ్యుడు దొంగ ఆంజనేయులు, దొమ్మేటి సుబ్రహ్మణ్యం, దొమ్మేటి శ్యామ్ ప్రకాష్, జల్లి శ్రీను,చెల్లుబోయిన రమేష్, దొమ్మేటి రాధాకష్ణ తదితరులు పాల్గొన్నారు.